
భగత్‌నగర్ శ్రీవెంకటేశ్వర కాలనీలో..


సూర్యనగర్ రోడ్ నం.5లో


మారుతినగర్‌లో..



రాంనగర్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద


సంతోష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో..




భగత్‌నగర్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో..




ప్రకాశంగంజ్‌లో గుడిగోపురంలా బతుకమ్మ


బద్దిపల్లిలో..

సంబురంగా సద్దులు


బతుకమ్మతో మహిళ

రామరామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ సోమవారం కరీంనగర్‌తో పాటు కరీంనగర్‌రూరల్, కొత్తపల్లి మండలాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంబురంగా జరుపుకున్నారు. మహిళలు ఉదయమే తంగేడు, గునుగు, పట్టుకుచ్చు, బంతిపూలతో బతుకమ్మలను అందంగా తయారు చేశారు. సాయంత్రం ప్రధాన చౌరస్తాల్లో బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో సందడి చేశారు. యువతులు, చిన్నారులు డీజే పాటలతో కోలాటమాడారు. అనంతరం బతుకమ్మను గంగమ్మ చెంతకు చేర్చి పోయి రావమ్మా బతుకమ్మా అంటూ వాగులు, చెరువులు, కుంటలు, కెనాల్‌లో నిమజ్జనం చేశారు. నగరపాలక సంస్థ, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. – కరీంనగర్‌కల్చరల్/కరీంనగర్‌రూరల్/కొత్తపల్లి


మొగ్దుంపూర్‌లో నిలువెత్తు బతుకమ్మ


కోతిరాంపూర్ వరసిద్ధి వినాయక కాలనీలో..


బతుకమ్మతో మహిళలు


బతుకమ్మతో చిన్నారి


బతుకమ్మలతో మహిళలు


దుర్శేడ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మొగ్దుంపూర్‌లో..


ఎలబోతారంలో..


నగునూరులో బతుకమ్మలను ఎత్తుకుని వస్తున్న పురుషులు, మహిళలు


గోపాల్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


తాహెర్‌కొండాపూర్‌లో..


57వ డివిజన్ జ్యోతినగర్‌లో..

క్లుప్తంగా

సత్యనారాయణరెడ్డికి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు



కరీంనగర్: శ్రీనగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి గత జూన్‌లో రిటైర్డ్ అయిన నరహరి సత్యనారాయణరెడ్డికి సోమవారం రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా జేఈటీ ఇన్నోవేటిక్ టీచర్ అవార్డు లభించింది. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జతధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు జేఈటీ ఇన్నోవేటిక్ టీచర్ అవార్డుతో పాటు రూ.5వేల నగదు పురస్కారం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డిని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు అభినందించారు.

సునీతకు సాహితీ కిరీటి పురస్కారం



కరీంనగర్ కల్చరల్: హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సంస్థ సీఎంవో కత్తిమండ ప్రతాప్, తెరసం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణంల చేతుల మీదుగా నగరానికి చెందిన రచయిత్రి చిందం సునీత సాహితీ కిరీటి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలు, రచయిత్రులు అభినందనలు తెలిపారు.


నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో..


యజ్ఞవరాహస్వామి ఆలయంలో..


పాత బజార్ గౌరీ శంకరాలయంలో..


అశోక్‌నగర్ మలయాళ సద్గురు గీతా మందిరంలో..


కమాన్‌చౌరస్తాలోని రామేశ్వరాలయంలో..

సరస్వతీ నమోస్తుతే


గిద్దెపెరుమాండ్లనగర్‌లో దీపాలంకరణ

కరీంనగర్ కల్చరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రం సందర్భంగా సోమవారం నగరంలోని పలు ఆలయాలు, కూడళ్లలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు, అలంకారాలు చేశారు. యజ్ఞవరాహస్వామి ఆలయంలోని వాగ్వాదినీ మహాసరస్వతి ఆలయంలో పంచామృతాలు, ఔషధ మూలికలతో మహాభిషేకం, అక్షరాభ్యాసాలు, చతుష్షష్టి పూజ, కుంకుమార్చనలు నిర్వహించారు. పాతబజార్ గౌరీ శంకరాలయంలో సర్వతీమాత అలంకరణ చేశారు. చైతన్యపురిలోని మహాశక్తి ఆలయంను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించుకొని పూజలు నిర్వహించారు.


మహాశక్తి ఆలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్

దుర్గాభవానీ ఆలయంలో..

విద్యానగర్(కరీంనగర్): నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో అమ్మవారు సర్వతీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. చండీహోమం నిర్వహించి గంగాహారతులిచ్చారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు.

5కే వాక్‌థాన్


పాల్గొన్న వైద్యులు, పోలీసు అధికారులు

కరీంనగర్ టౌన్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నగరంలోని సన్‌రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం 5కే వాక్‌థాన్ నిర్వహించారు. సన్‌రైజ్ ఆస్పత్రి నుంచి మహాత్మా జ్యోతిబాపూలే పార్క్ వరకు జరిగిన వాక్‌థాన్‌ను అడిషనల్ డీసీపీ వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమన్నారు. వ్యాయామం, సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానాన్ని దూరం పెట్టడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ కొండపాక కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వాక్‌థాన్‌లో కరీంనగర్‌రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్, త్రీటౌన్ సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై జగదీశ్వర్, డాక్టర్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త బట్టలు అందజేత



కరీంనగర్ కార్పొరేషన్: సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నగరంలోని 23వ డివిజన్‌కు చెందిన పారిశుధ్య కార్మికులకు సోమవారం మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్‌కుమార్ కొత్త బట్టలు అందజేశారు. 20ఏళ్లుగా ఏటా దసరాకు పారిశుధ్య కార్మికులకు పండుగ బట్టలు అందజేస్తున్నట్లు తెలిపారు.

2న మాంసం విక్రయాలపై నిషేధం

కరీంనగర్ కార్పొరేషన్: మహాత్మాగాంధీ జయంతి అక్టోబర్ 2వ తేదీన మాంసం విక్రయాలు నిషేధమని నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ఎక్కడా వధశాలలో కార్యకలాపాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. కోళ్లు, మేకలు, గొర్రెలు, ఎద్దుల మాంసం విక్రయాలు చేయరాదని, నిషేధాన్ని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్: ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సోమవారం రెనే ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించిన శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి గుండె జబ్బులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ జి.వీరారెడ్డి, ఆర్‌ఎంవో నవీన, రెనే ఆస్పత్రి చైర్మన్ బంగారి స్వామి, రవీంద్ర చారి, అరవింద్ బాబు, పవన్ ప్రసాద్, అభిలాష్ రెడ్డి, బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేశ్, కార్డియాలజిస్టులు దినకర్, రవికుమార్, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

సన్‌షైన్ ఆస్పత్రిలో..

నగరంలోని సన్‌షైన్ ఆస్పత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. 80 మందికీ ఈసీజీ, 2డీ ఏకో, కార్డియాలజీ కన్సలేషన్ అందించారు. కార్డియాలజిస్ట్ ఎం.వినోద్‌కుమార్, టి.సురేశ్‌కుమార్, రాజేందర్, అనూష, శంషాద్దీన్, సంధ్య, రజిత, గీత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న అనీష్ పబ్బ

కరీంనగర్ టౌన్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సీపీఆర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఆర్‌పై అవగాహన ఉంటే కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాణాపాయం నుంచి కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. మెడికవర్ ఆస్పత్రికి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూఎస్‌వీ సంస్థ బాధ్యులు నందకిషోర్, కార్డియాలజిస్టులు వాసుదేవరెడ్డి, అనీష్ పబ్బ, రాజేంద్రప్రసాద్, విష్ణువర్ధన్, మార్కెటింగ్ హెడ్ కోట కరుణాకర్, హెచ్‌ఆర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.